క్రీడాకారులకు టీషర్ట్స్ అందిందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలి

భూపాలపల్లి రూరల్/చిట్యాల, డిసెంబర్ 29 : సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి భూపాలపల్లి జిల్లాకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా నుంచి సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సొంత ఖర్చులతో టీషర్ట్స్ అందజేశారు. అలాగే, చిట్యాల మండలంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మొదటి బహుమతి గెలుపొందిన గరిమిళ్లపల్లికి ట్రోఫీ తోపాటు రూ.10వేలు, ద్వితీయ బహుమతి చిట్యాల జట్టుకు రూ.5వేలు బహుమతిగా అందజేశారు. భూపాలపల్లిలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. చిట్యాలలో ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మధువం శీకృష్ణ, టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, ఎండీ రాజ మహమ్మద్ పాల్గొన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

గోవిందరావుపేట, డిసెంబర్ 29 : ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని రెడ్డి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల కేవశరెడ్డి అన్నారు. మండలంలోని చల్వాయి శివారులోని పీఎస్ఆర్ గార్డెన్‌లో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు సూదిరెడ్డి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కేశవరెడ్డితోపాటు జిల్లా అధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొమురెల్లి భూంరెడ్డిలు హాజరయ్యారు. కేవశరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం సభ్యులు ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలని సూచించారు. అనంతరం 2025 రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి సంధ్యారెడ్డి, ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, లింగారెడ్డి, వెంకటపాపిరెడ్డి, యాదగిరితోపాటు మండలంలోని 18గ్రామపంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులతోపాటు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోగిల మహేశ్

ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

ములుగురూరల్, డిసెంబర్ 29 : ములుగు జిల్లాకేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జనవరి 6వ తేదీన జరిగే దళితబంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్, రాష్ట్ర కోఆర్డినేటర్ మండికొండ రమేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగులోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట రెండో విడుత దళిత బంధు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆత్మగౌరవ సభకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ, మొగిలి, రామకృష్ణ, రాంబాబు, శ్రీను, కన్నయ్య, వెంకటస్వామి, మొగిలి, వెంకన్న, వెంకటేశ్వర్లు, రవి, ఓంకార్, రాజు, కొమ్మాలు, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

LOSTS DOCUMENTS
My name is **Narravula Kiran S/o Venkateshwarlu,** R/o Incherupally, Venkatapur Mandal, Mulugu District. I lost my land Regd. Documents Gift Deed No. **5095/2016** While Travelling from Kesamudram (Stn.) to Korukondapally on my bike, so if found Please let me know Contact Number:
9705403712

WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన ప్రధాన కోట కాల్వ

కాల్వలు ఇలా... యాసంగి సాగేదెలా..?

- గణపసముద్రం పరిధిలో 1350 ఎకరాలకు తైబందీ ఖరారు
- కాల్వలకు గండ్లు, పేరుకుపోయిన చెత్తాచెదారం
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- ఆందోళనలో చివరి ఆయకట్టు రైతులు

గణపురం, డిసెంబర్ 29 : యాసంగి సీజన్‌కు సమయం ఆసన్నమైంది. జిల్లాలోనే అతి పెద్దదైన గణపసముద్రం చెరువు కింద 1350ఎకరాల్లో యాసంగిలో వరిపంట సాగుకానుంది. గణపసముద్రం చెరువు నుంచి తూముల ద్వారా ఊటుకాల్వ, కోలకాల్వ, మత్తడి కాల్వ, కొత్త కాల్వ, చుట్టు కాల్వల ద్వారా నీటిని విడుదల చేయనున్నారు. కానీ ఆయా కాల్వలు ప్రస్తుతం పూర్తిగా గడ్డి, తుంగ, తదితర పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. నీటిని విడుదల చేసినా పూర్తి ఆయకట్టుకు నీరు చేరే పరిస్థితి కనిపించడం లేదు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారనుంది.

బుంగ పడ్డ తూము

1350 ఎకరాలకు తైబందీ ఖరారు..

1350ఎకరాలకకు యాసంగి పంట పొలాలకు నీరందించేందుకు ఈనెల 12న గణపురంలో ఇరిగేషన్ అధికారులు తైబందీ ఖరారు చేశారు. రైతులు వరినార్లు పోసుకునేందుకు జనవరి మొదటి వారంలో కాల్వల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు, రైతులు తీర్మానం చేశారు. కానీ కాల్వలు శుభ్రం చేయకపోవడంతో ఈ సారైనా చివరి ఆయకట్టుకు నీరందుతుందా..? లేదా అని రైతులు సందిగ్ధంలో పడ్డారు.

కాల్వలకు గండ్లు..పేరుకుపోయిన చెత్తాచెదారం..

గణపసముద్రం నీటిని కాల్వల ద్వారా విడుదల చేస్తే పూర్తి ఆయకట్టుకు నీరందే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఇరిగేషన్ అధికారులు తైబందీ ఖరారు చేశారు కానీ కాల్వలు శుభ్రం చేయడం, గండ్లు పూడ్చడం మరిచారు. దాదాపు అన్ని కాల్వలకు గండ్లు పడి, చెత్తాచెదారంలో దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయా కాల్వల ద్వారా కేటాయించిన ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చివరి ఆయకట్టుకు నీరందేనా..?

ప్రతి యేడాది కాల్వలకు విడుదల చేసిన నీరు కాల్వలు శుభ్రం లేకపోవడంతో, గండ్లు పడటంలో నీరు మధ్యలోనే వృథాగా పోతున్నది. దీంతో చివరి ఆయకట్టు రైతుల పంట చేతికి వచ్చే దశలో వరి పైరుకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో ప్రతి యాసంగిలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నది. ప్రతి యేడు అధికారులు ఇదంతా గమనిస్తున్నా సరైన చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

కాల్వలు శుభ్రం చేయాలి..

ఇటీవల అధికారులు తైబందీ ఖరారు చేశారు కానీ ఇప్పటి వరకు కాల్వలు శుభ్రం చేయలేదు. మరికొద్ది రోజుల్లో నీటిని విడుదల చేస్తామన్నారు. పిచ్చిమొక్కలు ఉండటంతో చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా లేదు. అధికారులు స్పందించి కాలువలలోని పిచ్చి మొక్కలను తొలగించాలి.

- మార్క మొగిలి, గణపురం ఆయకట్టు రైతు

మేడిగడ్డ బరాజ్‌కు 10,130 క్యూసెక్కుల వరద

మహదేవపూర్, డిసెంబర్ 29 : మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఆదివారం బరాజ్ ఇన్‌ఫ్లో 10,130 క్యూసెక్కులు రాగా, బరాజ్‌లోని మొత్తం 85గేట్లు ఎత్తి అంతే మొత్తంలో భారీ నీటి పారుదలశాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.20 మీటర్ల ఎత్తులో ఉందని, వరద ప్రవాహం తగ్గే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.

గడువులోపు సర్వే పూర్తి చేయాలి ఎంపీడీవో

గణపురం, డిసెంబర్ 29 : ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అనుకున్న సమయంలో పూర్తిచేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. ఆదివారం గణపురం, చెల్పూర్, బుద్ధారం, సీతారాంపురం, మైలారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చెల్పూర్ లోని మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, హేమంత్, రమేశ్, విజేందర్, దివ్య, సీసీ బాబా, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం, శ్రీదేవి, కారోబార్ శివశంకర్ పాల్గొన్నారు.

డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న కొమురం ప్రభాకర్

ప్రభాకర్‌కు డాక్టరేట్ ప్రదానం

ఏటూరునాగారం/ములుగురూరల్, డిసెంబర్ 29 : పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్‌కు డాక్టరేట్ పట్టాను ఆదివారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కళాభారతీ ఆడిటోరియంలో నిర్వాహకులు అందజేశారు. మంగపేట మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్ ఆదివాసీ హక్కుల కోసం పెసా కోఆర్డినేటర్‌గా చేస్తున్న కృషిని గుర్తించి ఏసియా వేదిక కల్చరర్ రిసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి అకాడమీ వారు సంయుక్తంగా డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 29 : ఏజెన్సీలో నెలకొన్న విద్యా రంగ సమస్యలను అధికారులు పరిష్కరించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన గోండ్వానా సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల్లో కొత్త మెనూ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ లేక విద్యారంగం కుంటుపడుతున్నదని ఆరోపించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి రావడం లేదని, ఈ విషయమై ఐటీడీఏ పీవో స్వయంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పూనెం ప్రతాప్, రేగ గణేశ్, పాయం కృష్ణ, కనితి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మృతి

రామారావు(ఫైల్)

ములుగురూరల్, డిసెంబర్ 29 : ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి రామారావు(46) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. రామారావు కొన్నేళ్లుగా ములుగు జిల్లాకేంద్రంలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఎప్పటిలాగా పని నిమిత్తం బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. సాయంత్రం ములుగులోని అంగడికి వెళ్లిన ఆయన ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు. చుట్టు పక్కల వారు గమనించి ప్రభుత్వ దవాఖానకు తరలించగా రామారావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామారావు మృతితో కొత్తూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పార్టీ కోసం అనునిత్యం పాటు పడిన ఆయన మృతి తీరని లోటని పలువురు బీఆర్ఎస్ నేతలు విచారం వ్యక్తం చేశారు. కాగా, రామారావుకు భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చిట్యాల, డిసెంబర్ 29 : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. నైన్‌పాకలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమతిపత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ట్రాక్టర్ డ్రైవర్ కం ఓనర్లు అయిన అనుసంపల్లికి చెందిన కంచె శివ, నాచారానికి చెందిన నూనెటి ఓదెలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎనిమిది మంది వేటగాళ్లు అరెస్టు

ములుగురూరల్, డిసెంబర్ 29 : వన్య ప్రాణులను వేటాడితే చర్యలు తప్పవని ఎఫ్ఆర్వో డోలి శంకర్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మండలంలోని పత్తిపల్లి గ్రామంతోపాటు జంగాలపల్లి పరిధి మేడివాగు వద్ద నాలుగు అడవి పందులను, ఒక అడవి కోడిపుంజు, ఉచ్చులను స్వాధీనం చేసుకొని ఎనిమిది మంది వేటగాళ్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. పత్తిపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో పులి ఆనవాళ్ల కోసం వెళ్తున్న క్రమంలో గ్రామంలో నర్సంపేట మండలం ఇస్రతండాకు చెందిన గుగులోత్ చిన్నలచ్చు అనే వేటగాడు అడవి పందిని చంపి బైక్‌పై తీసుకెళ్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ఇదే సమయంలో గ్రామంలో ములుగు మండలం బంజరుపల్లి గ్రామానికి చెందిన దాసరి సమ్మయ్య, వనం రాజేశ్ బైక్‌పై అడవి కోడిపుంజుతోపాటు ఉచ్చులను పెట్టుకొని వెళ్తుండగా పట్టుకొని ములుగు రేంజ్‌కు తరలించామని తెలిపారు. కాగా, మేడివాగు సమీపంలో తుమ్మ చెట్లలో అడవి పందుల కోసం ఉచ్చులు పెట్టారని వచ్చిన సమాచారం మేరకు సాయంత్రం వెళ్లగా ములుగు మండలం బంజరుపల్లి గ్రామానికి చెందిన దాసరి సారయ్య, నగేశ్, జన్నాథం సాయి, బల్లాని రామయ్య, జగన్నాథం నగేశ్ మూడు అడవి పందులను చంపి పట్టుబడ్డారని తెలిపారు. అడవి పందులను చంపిన వారితోపాటు అడవి కోడి పుంజును తరలించిన ఎనిమిది మంది వేటాళ్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అడవి పంది వేటగాళ్ల అరెస్టు చూపుతున్న ఎఫ్ఆర్వో శంకర్

సీఆర్టీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం, డిసెంబర్ 29 : ప్రభుత్వం సీఆర్టీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు డిమాండ్ చేశారు. సీఆర్టీలు ఏడురోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని లక్ష్మీ నర్సింహారావు సందర్శించి పార్టీ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా సీఆర్టీలకు వేతనాలు రాకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే నిలదీయడం తప్పదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఆర్టీల వేతనాలు రూ.6వేల నుంచి రూ.29వేల వరకు పెరిగిందన్నారు. గిరిజన బిడ్డలకు చదువు చెప్పేందుకు గిరిజన సీఆర్టీలు వాగులు, వంకలు దాటి పాఠశాలలకు వెళుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలల్లో అత్యధిక ఫలితాలు సాధించడంలో సీఆర్టీలు చేసిన కృషి మరువలేనిదన్నారు. దురదృష్టవశాత్తు బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడం వల్ల పెరిగే వేతనం ఆగిందన్నారు. లేదంటే రూ.42వేలు వచ్చేదన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందనాయక్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు ఖాజాపాషా, తాడూరి రఘు, కావిరి సంతోశ్, వావిలాల పోశాలు, సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొడెం రవీందర్, జిల్లా కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారావు

క్రీడాకారులకు జీఎం అభినందనలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 29 : ఎస్ఈసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో బిలాసపూర్‌లో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి షటిల్ డబుల్ విభాగం పోటీలో భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న క్రీడాకారుడు పీ శంకర్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించగా, కోల్ ఇండియా స్థాయి షటిల్ సింగిల్ విభాగంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న క్రీడాకారుడు వేముల ఓదెలు పాల్గొని ఫైనల్‌కి చేరుకున్నాడు. శంకర్, వేముల ఓదెలుకు భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్‌వోటు జీఎం ఎస్ రవీంద్ర, భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి పీ శ్రావణ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్సా శ్రీనివాస్, ఇతర అధికారులు ఆదివారం అభినందనలు తెలిపారు. జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్, వేముల ఓదెలు

అస్తవ్యస్తంగా రహదారి

మహదేవపూర్, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రహదారి బురదతో అస్తవ్యస్తంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో స్థానిక ప్రజలు, అటుగా వెళ్లే వాహనదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు కూడా ఈ దారి గుండానే వెళ్లాల్సి వస్తోంది. సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, జిల్లా ఉన్నాతాధికారులు స్పందించి రహదారిపై పేరుకుపోయిన బురదను తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

బురదమయంగా మారిన రహదారి

వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఆదివారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో 1968నుంచి 2023 వరకు పూర్వ విద్యార్థులు 125మంది వరకు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించడంపై చర్చించారు. ఒక అడహక్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతి బ్యాచ్ నుంచి ఐదుగురికి స్థానం కల్పించారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి అందరూ భాగస్వాములు కావాలని సీనియర్ పూర్వ విద్యార్థులు పిలుపు నిచ్చారు. సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేడుకలను రెండు రోజుల పాటు నిర్వహించేందుకు నిర్ణయం చేశారు. త్వరలోనే వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేందుకు తేదీలు ఖరారు చేయనున్నట్లు అడహక్ కమిటీ ప్రకటించింది. కార్యక్రమంలో సీనియర్ పూర్వ విద్యార్థులు తక్కళ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, నూతి కృష్ణమూర్తి, కాకుల మర్రి చిట్టిబాబు, హబీబ్‌ఖాన్, లింగాల మురళీ, హస్సేన్, నామ చందు, కాకులమర్రి ప్రదీప్‌రావు, బచ్చు సత్యనారాయణ, మడుగూరి నాగేశ్వర్‌రావు, నాగసాగర్, సదాశివుడు, ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, తుమ్మ మల్లారెడ్డి, గాడిచర్ల రాజశేఖర్, గోరంట్ల సత్యం, లాహోటి గోపాల్, చుంచు నాగరాజు, కూనూరు అశోక్, చెల్పూరి రామనాథం, తాడూరి రఘు, జాస్తి శ్రీకాంత్, సాయిని మహేశ్, వలియాబీ, రాజశ్రీ పాల్గొన్నారు.

సన్నాహక కమిటీ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ములుగు జిల్లా ఎస్పీని ప్రశంసించిన డీజీపీ

ములుగు,డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్‌ను రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఆదివారం ఎక్స్‌వేదికగా ప్రశంసిస్తూ పోస్టు చేశారు. ఈ నెల 27న ములుగు ఎస్పీ మావోయిస్టు అగ్రనేతలు బడే చొక్కారావు, కొయ్యడ సాంబయ్య కుటుంబాలను పరామర్శించి, వారి యోగక్షేమాలను తెలుసుకొని, నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రశాంతమైన జీవనం గడిపేందుకు అరణ్యం వీడి జనంలోకి రండి అంటూ మావోయిస్టుల తల్లిదండ్రుల ద్వారా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న డీజీపీ ఎస్పీ శబరీష్ సరైన సమయంలో అద్భుతమైన పనిని చేసి, అవసరమైన వృద్ధ మహిళ భద్రత, శ్రేయస్సు కోసం పాటు పడడం ఎస్పీ పనితీరులో అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు. మావోయిస్టులు వాడుకలో లేని సిద్ధాంతాలను వీడి ప్రజల ఆకాంక్షలను స్వీకరించేందుకు, సమాజ అభివృద్ధికి దోహదపడాల్సిన సమయం ఆసన్నమైందని డీజీపీ ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు.

ఎస్పీని అభినందిస్తూ డీజీపీ ఎక్స్‌వేదికగా చేసిన పోస్టు

పండ్లు అమ్మి నిరసన

ములుగురూరల్, డిసెంబర్ 29 : ములుగు కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు ఉద్యోగులు పండ్లు అమ్మి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, కుమార్‌పాడ్యా, కరుణాకర్, జీవనప్రియ, ఫిరోజ్, సుజాత, రాజేశ్వరీ, రమేశ్, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, జయవసంత, లక్ష్మి, భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, అర్చన పాల్గొన్నారు.

మల్లంపల్లిలో కంటి వైద్య శిబిరం

ములుగురూరల్, డిసెంబర్ 29 : జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లంపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు, ట్రస్ట్ చైర్మన్ భూక్యా జంపన్న మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 320మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో 40మంది కంటి సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో గిరిజన రైతు మృతి

మంగపేట, డిసెంబర్